స్వగ్రామానికి చేరిన మృతదేహం

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఖానాపూర్, ఏప్రిల్ 18 : పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన ఉప్పు నవీన్.. బెహరాన్ దేశంలో వారం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా, గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సహకారంతో గురువారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. ఆరేండ్ల క్రితం ఉపాధి నిమిత్తం అక్కడికి వెళ్లిన నవీన్ మృతి వార్త తెలియగానే కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నన్‌కు భార్య, కొడుకు ఉన్నారు. గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్‌పాషా, పట్టణానికి చెందిన పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన కుస్తీ పోటీలు

పోటీల విషయంలో చర్చించుకుంటున్న గ్రామస్తులు

భైంసాటౌన్, ఏప్రిల్ 18 : శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని కామోల్ గ్రామంలో గురువారం ప్రారంభమైన కుస్తీ పోటీలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పోటీలు నిర్వహించే విషయంలో నిర్వాహకులు, గ్రామస్తుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో పోటీలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆగిపోయాయి. దీంతో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన మల్లయోధులు నిరాశగా వెనుదిరిగారు.

ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడానికి ప్రతిజ్ఞ

డ్రైవర్లు, కండక్టర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిపో మేనేజర్ కల్పన

ఎదులాపురం, ఏప్రిల్ 18 : ఆదిలాబాద్ ఆర్డీసీ డిపోలో ప్రతి రోజూ రూ.లక్ష ఆదాయం పెంచడానికి డ్రైవర్, కండక్టర్లు కృషి చేయాలని డిపో మేనేజర్ కల్పన అన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో తీసుకురావడానికి ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఉగాది-2024 నుంచి ఉగాది-2025 వరకు లక్ష్యేలక్ష్యం నామకరణం చేశారు. ఇందులో భాగంగా గురువారం ఆదిలాబాద్ డిపోలో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. డిపోలో ప్రతి రోజూ రూ.లక్ష ఆదాయం పెంచడానికి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీకర్, సెక్యూరిటీ ,మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సంతాపం

మౌనం పాటిస్తున్న వర్సిటీ అధికారులు

బాసర, ఏప్రిల్ 18 : బాసర ఆర్జీయూకేటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అరవింద్ మృతిపై గురువారం వర్సిటీ పరిపాలన భవనం కాన్ఫరెన్స్ హాల్‌లో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ, అధ్యాపకులు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ అధికారిగా కవిరాజు

ఎంపీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న కవిరాజు

కడెం, ఏప్రిల్ 18: కడెం మండల నూతన పంచాయతీ అధికారి (ఎంపీవో)గా గురువారం కవిరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ఎంపీవోగా కొనసాగిన చిక్యాల రత్నాకర్‌రావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం కలికి, శుభాకాంక్షలు తెలిపారు.

27లోగా ప్రతిపాదనలు సమర్పించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 18 : జిల్లాలో కార్పొరేట్ కళాశాలల ప్రవేశం కోసం ప్రతిపాదనలు ఈ నెల 27వ తేదీలోగా సమర్పించాలని డీఎస్డీవో భగత్ సునీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఎంసెట్, ఉచిత విద్యను అందిచుటకుగా అర్హత గల ప్రైవేట్ కళాశాలల నుంచి ఎంపికకు ఈ పాస్‌లో దరఖాస్తు చేసిన ప్రతిపాదనలు 27వ తేదీలోగా జిల్లా కార్యాలయానికి అందించాలన్నారు.

నాగాపూర్‌లో గ్రాడ్యుయేషన్ డే

చిన్నారులతో అంగన్‌వాడీ సిబ్బంది

పెంబి, ఏప్రిల్ 18 : నాగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఐదేండ్లు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చనున్నట్లు అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణ తెలిపారు. ఐదేండ్లలోపు చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు.

జాబ్ కార్డున్న వారికి పని కల్పించాలి

- ఆదిలాబాద్ డీఆర్డీవో సాయన్న
- గౌరాపూర్, తేజాపూర్‌లో ఉపాధి పనుల పరిశీలన

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 18 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డులు జారి చేసిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. గౌరాపూర్, తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. కూలీల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో పనులు చేస్తున్న ఓ వృద్ధురాలు వద్దకు వెళ్లి ఆమెను పలకరించారు. కూలీలతో పాటు ఈజీఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి : పనులను పరిశీలిస్తున్న డీఆర్డీవో సాయన్న

జున్నిలో ఎంపీడీవో..

ఇచ్చోడ, ఏప్రిల్ 18 : జున్ని గ్రామంలో ఉపాధి పనులను ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. మాస్టర్‌ను పరిశీలించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని టీఏకు సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

లింగాపూర్, పాతమద్దిపడగలో నిర్మల్ డీఆర్డీవో

కడెం, ఏప్రిల్ 18 : మండలంలోని లింగాపూర్, పాతమద్దిపడగ గ్రామాల్లో ఈజీఎస్ పనులను డీఆర్డీవో విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా లింగాపూర్‌లో పెర్కొలేషన్ ట్యాంక్ వర్క్‌తో పాటు, పాతమద్దిపడగలో కమ్యూనిటీ మంచినీళ్ల బావి పూడికతీత పనులను ఈజీఎస్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. అనంతరం డీఆర్డీవో కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు పనికి వేకువజామునే వెళ్లాలని, ఎండ బారిన పడకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కూలీలకు విధిగా వంద రోజుల పనులను కల్పించేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయదేవ్, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, కూలీలు పాల్గొన్నారు.

చుచుంద్‌లో..

భైంసాటౌన్, ఏప్రిల్ 18 : మండలంలోని చుచుంద్‌లో ఉపాధి పనులను ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పరిశీలించారు. కూలీల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, స్వయంగా హాజరు తీసుకున్నారు. ఉపాధి కూలీలతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కూలీలకు జాగ్రత్తలు వివరించారు. ఆయన వెంట ఏపీవో శివలింగం, కార్యదర్శి శ్రీధర్ తదితరులున్నారు.

తానూర్‌లో సిబ్బందితో సమావేశం..

తానూర్, ఏప్రిల్ 18 : తానూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో మండలాభివృద్ధి అధికారి మోహన్ సింగ్ సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో గంగాధర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలి

కుంటాల, ఏప్రిల్ 18 : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. లింబా (బీ), లింబా (కే)లో గురువారం పర్యటించి, గ్రామాల్లో పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులు, బోరు బావులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రహీం, నీటి పారుదల శాఖ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

న్యూపోచంపాడ్‌లో ఎంపీడీవో..

సోన్, ఏప్రిల్ 18 : నిర్మల్ మండలం న్యూపోచంపాడ్ పంచాయతీ పరిధి ఒడ్డెరకాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై కాలనీవాసులతో ఎంపీడీవో గజానాన్ మాట్లాడారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూస్తున్నామన్నారు. డీఎల్పీవో రమేశ్, మిషన్ భగీరథ ఏఈ వినోద్, నిర్మల్ మండల వ్యవసాయశాఖాధికారి వసంత్‌రావు, ఏపీవో తుల రామకృష్ణ, కాలనీవాసులున్నారు.



పెంబి : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి మధుసూదనస్వామి

పెంబిలో..

పెంబి, ఏప్రిల్ 18 : పెంబి ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మండల ప్రత్యేకాధికారి మధుసూదనస్వామి సమావేశం నిర్వహించారు. తాగునీటి కొరత ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. అంతకు ముందు తాగునీటితో ఇబ్బంది పడుతున్న చాకిరేవు, దోందారి గ్రామాలను సందర్శించారు. ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పశువైద్యాధికారి విజయ్ పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, ఏప్రిల్ 18 : ఇచ్చోడ ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య ఉంటే ఉన్న తాధికారులకు సమాచారం అందించి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీవో నరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్ : అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలు ఇస్తున్న ఫైర్ అధికారులు

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18 : వ్యాపార, వాణిజ్య, షాపింగ్‌మాల్స్, ఇంటి నిర్మాణదారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించి, నిర్మాణాలు చేపట్టాలని ఫైర్ అధికారి జయంత్ రామ్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కోదర్‌నాథ్ జిన్నింగ్ మిల్లులో గురువారం అగ్ని ప్రమాదాల నివారణపై ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే దగ్గరలోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఫైర్ ఇంజిన్ వచ్చేదాకా వేచి చూడకుండా మంటలను ఆర్పే ప్రయత్నాలు చేపట్టాలన్నారు. అన్ని వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారులు, ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, ఏప్రిల్ 18: ప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఉట్నూర్ ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి అధికారి రాజలింగు అన్నారు. మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్, గ్యాస్ గోదాంలో మంటలు ఆర్పే పద్ధతిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రమాకాంత్, వేణు, రవీందర్, మాణిక్‌రావ్, ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

ఉట్నూర్ : విన్యాసాలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గురుకులంలో సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపన

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18 : నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ గురుకుల పాఠశాలలో 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థినులు గురువారం రూ.1.70 లక్షలతో సరస్వతీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నిర్మల్ డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతనం డీఈవోను శాలువాతో ఘనంగా సన్మానించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు కృషిచేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ నీరడి గంగా శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుజాత, రత్నమాల, లక్ష్మి, విజయ, సాయినాథ్, విజయలక్ష్మి, ఎంఈవో శంకర్, ఎస్టీయూ రాష్ట్ర అదనపు అధ్యక్షుడు జుట్టు గజేందర్, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

సోన్, ఏప్రిల్ 18 : నిర్మల్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గజానన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉదయం 11 గంటలకు జరిగే సమావేశంలో గ్రామాల్లో కొనసాగుతున్న కార్యక్రమాలపై సమీక్ష మాత్రమే ఉంటుందని, ఎలాంటి తీర్మానాలు ఉండవని పేర్కొన్నారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఘటన ఆదిలాబాద్ జిల్లాది కాదు..

మంచిర్యాల జిల్లాది

- నిందితులపై కేసు నమోదు
- ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం

ఎదులాపురం, ఏప్రిల్ 18 : ట్విట్టర్ వేదికగా ఆదిలాబాద్ జిల్లాలో ప్రైవేట్ స్కూల్‌లో జరిగే సంఘటనతో ఓ వీడియో వైరల్ అవుతున్నది. ఇది ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించినది కాదు మంచిర్యాల జిల్లాది ఎస్పీ గౌస్ ఆలం గురవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగిన ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు పూర్తి అప్రమత్తతతో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేస్తుకొని విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. తప్పు చేసేవారు కోర్డుల నుంచి శిక్షణ తప్పించుకోలేరని హెచ్చరించారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్

నార్నూర్, ఏప్రిల్ 18 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురవారం మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, పట్టాణాధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ, మాజీ సర్పంచ్‌లు ఉర్వేత రూప్‌దేవ్, ఆడా శ్రీరామ్, మడావి సాగర్, మడావి రూప్‌దేవ్, నాయకులు రాథోడ్ సుభాష్, మెస్రం మానిక్‌రావ్, షేక్ బాషిర్, షేక్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మాట్లాడుతున్న తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్

అమరుల సంస్మరణ దినోత్సవాన్ని

విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 18 : హీరాపూర్ గ్రామ సమీపంలో గల అమరవీరుల స్తూపం వద్ద 20న నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అమరవీరుల ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణతో పాటు ఏర్పాట్లపై చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజనులతో పాటు గ్రామపటేళ్లు, సార్‌మేడిలు, ఆదివాసీ పెద్దలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మడావి ఇంద్రు పటేల్, మెస్రం నాగ్‌నాథ్, జుగాదిరావ్, నాగోరావ్, ముకాడే ఉత్తమ్, సోమోరే నాగోరావ్ పాల్గొన్నారు.

ఉట్నూర్, ఏప్రిల్ 18 : ఇంద్రవెల్లిలో ఈనెల 20వ తేదీన నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జంగుదేవ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల అమరవీరులను స్మరించుకోవడానికి ఈ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా కార్యక్రమానికి అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, కార్యదర్శి సత్యం హాజరై నివాళులర్పిస్తారన్నారు. సమావేశంలో నాయకులు మంగం దీపక్, సభ్యులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను మూసి వేయాలి

ఎదులాపురం, ఏప్రిల్ 18 : ఆదిలాబాద్ జిల్లాలో బెల్ట్ షాపులను యుద్ధ ప్రాతిపదికన మూసివేయాలని పీవోడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి రేణుక డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం భవనంలో పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులను రద్దు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. వనిత, రుక్మాబాయి, అంజు, లక్ష్మీబాయి, జంగుబాయి, యశోద, జమున పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

తానూర్ : పట్టుబడిన మద్యంతో ఎస్ఐ లోకం సందీప్

తానూర్, ఏప్రిల్ 18 : మండలంలోని బోరిగాంలో గురువారం అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. నామ్‌దేవ్ గ్రామంలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో గ్రామానికి వెళ్లి, 8.5 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

పార్డీ(బీ)లో..

కుభీర్, ఏప్రిల్ 18 : మండలంలోని పార్డి(బీ)లో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ బెల్టు షాపుపై కుభీర్ ఎస్ఐ రవీందర్ దాడి చేసి పట్టుకున్నారు. 14.94 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని, స్టేషన్‌కు తరలించారు.

పాల్‌టెక్నిక్ పరీక్షకు 22 వరకు గడువు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18 : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఏప్రిల్ 22న చివరి తేదీ అని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 24న ఉంటుందని, పదోతరగతి పరీక్ష రాసిన, పదోతరగతిలో ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 18 : జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారుశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్ కుమార్ అన్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలలో గురువారం పారుశుధ్య కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 నెలల నుంచి జీపీ సిబ్బందికి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రవీన్, నవీన్, సురేశ్, సతీశ్, సాయన్న తదితరులు

మండలాధ్యక్షుడిగా శ్రీకాంత్

నియామక పత్రం తీసుకుంటున్న మండలాధ్యక్షుడు శ్రీకాంత్

నార్నూర్, ఏప్రిల్ 18 : మానవ హక్కుల కమిషన్ నార్నూర్ మండలాధ్యక్షుడిగా పీ శ్రీకాంత్ ఎన్నికయ్యారు. మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగలపల్లి హుస్సేన్ చేతుల మీదుగా గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన కమిషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 18 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు నదిరామయ్య అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. మోదీ పాలనలో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న ఆ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతన్‌కుమార్, రాజు, రాంలక్ష్మణ్, బక్కన్న, భోజన్న, శంభు, వెంకటేశ్, సత్తన్న, పోశెట్టి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

డీఏ పెరుగుదలను అమలు చేయాలి

బోథ్, ఏప్రిల్ 18 : బీడీ కార్మికులకు డీఏ పెరుగుదలను బీడీ యాజమాన్యం ఈ నెల నుంచి అమలు చేయాలని ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు రూ.11 నుంచి రూ.30 చొప్పున రూ.245.08 కూలి అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ప్యాకర్స్ చెక్కర్స్ బట్టి నెలసరి ఉద్యోగులకు రూ.339 చొప్పున అమలు చేయాలని తెలిపారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

లక్ష్యంతో చదువుకోవాలి

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

భైంసా, ఏప్రిల్ 18 : విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని ఎంఈవో సుభాష్ సూచించారు. పట్టణంలోని బ్రిలియన్స్ స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించగా, గెలిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఇందులో ప్రిన్సిపాల్ సునీల్, పెండెపు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.